WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

25-5-2025



05

## ప్రతి పల్లె అభివృద్ధే ఏకైక లక్ష్యం

ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని, ఆ లక్ష్యంతోనే పనిచేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో వైరా మున్సిపాలిటీ



10

వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. సిపిఐ (ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం శనివారం వైరాలో జరిగిన జాబ్ మేళాలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వైరా నియోజకవర్గ కేంద్రంలోని మౌలికమైన సమస్యలు పరిష్కారానికి నిధులు కేటాయిం చాలని, ఏన్కూర్ మండలంలో సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ కింద భూములు కోల్పోయిన రైతులకు పెండింగులో ఉన్న నష్టపరిహారం డబ్బులు విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

## క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరు గిరిప్రసాద్



10

క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరుగా దివంగత సిపిఐ నేత, సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ నిలిచారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ తెలిపారు. తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం పరితపించిన మహోన్నతుడని ఆయన కొనియాడారు. గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# రబీ వడ్ల కొనుగోలు వేగవంతం

## ఖమ్మంలో 1.82 లక్షల మె.టన్నుల వరి కొనుగోలు



**రైతులకు రూ.338 కోట్లు చెల్లింపు**

**291 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ**

**10,122 మంది రైతులకు బోనస్ రూ.38.63 కోట్లు**

సెంటర్లో తనిఖీ చేస్తున్న అధికారులు

02

ఖమ్మం జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. రబీ 2024–25 పంట సీజన్‌ను కేంద్రంగా చేసుకుని జిల్లా అధికార యంత్రాంగం వరి సేకరణ పనులను వేగవంతం చేసింది. మే 24వ తేదీ నాటికి జిల్లాలో 1,81,843 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరిగిందని పౌర సరఫరాల శాఖ అధికారికంగా వెల్లడించింది.

ఇప్పటిదాకా తీసుకున్న వరిలో సన్నలు రకం వరి సుమారు 94 వేల మెట్రిక్ టన్నులుగా ఉండగా, ఏ గ్రేడ్ వరి ఐదున్నర వేల టన్నులు, కామన్ రకం వరి సుమారు 82 వేల టన్నులు సేకరించారు. ఈ మొత్తం వరికి చెల్లించిన మొత్తం రూ.338.66 కోట్లు కాగా, అదనంగా బోనస్‌గా రూ.38.63 కోట్లను రైతులకు మంజూరు చేశారు. ఈ బోనస్ లబ్దిని మొత్తం 10,122 మంది రైతులు పొందినట్టు అధికారులు తెలిపారు. వీరికి సుమారు 77,273 మెట్రిక్ టన్నుల వరిపై బోనస్ లభించింది. బోనస్ చెల్లింపులు నిర్ధారితమైన రకానికి మాత్రమే వర్తించాయి.



# అభివృద్ధి పనులు పూర్తి చేయండి

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల

**ఖమ్మం,మహా:** చేపట్టిన అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం మంత్రి, రఘునాధపాలెం మండలం కోటపాడు గ్రామంలో ఎస్సి కాలనీ నందు సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సిసిరోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఎఫ్.డి.ఆర్. నిధులు 99 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కోయచలక కమలాపురం రహదారిపై చేపట్టిన మైనర్ బ్రిడ్జి పున: నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కోటపాడు మంలో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్, మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వర్షాకాలం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ఉంటున్న పేద ప్రజలకు మొదటి దశలో ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో





రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, రఘునాధపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఖమ్మం, మహా:** జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అనారోగ్య బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పంపిణీ చేశారు. బుర్హాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం రూ. 2.50 లక్షల చెక్కులను ఎంపీ రవిచంద్ర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కారణాల చేత అనారోగ్యం పాలైన బాధితులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ తోట వీరభద్రం, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లేడిబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచికంటికి పరామర్శ

ఎంపీ వద్దిరాజు ఖమ్మం టీఆర్ఆర్ ఆస్పత్రిలో మంచికంటికి పరామర్శ.ఖమ్మం, మహా.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం టీఆర్ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు మంచికంటి నరేష్ ను పరామర్శించారు.నరేష్ రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చేరినట్లు తెలియడంతో ఎంపీ రవిచంద్ర శనివారం ఉదయం తన సన్నిహితులు ఆకుల గాంధీ,తోట రామారావు తదితరులతో కలిసి ఆయన్ను పరామర్శించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పదవ తరగతి (ఎస్ఎస్సీ)బోర్డ్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన గోగమ్ పూజితాలక్ష్మికి తన ఆశీస్సులు అందజేశారు.ఖమ్మం ఖానాపురం హవేలీ వాస్తవ్యులు సురేష్ కుమార్ సత్య దంపతుల కూతురు పూజితాలక్ష్మీ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మొత్తం 600కు గాను 582 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శనివారం ఉదయం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమెను శాలువాతో సత్కరించి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

# రబీ వడ్ల కొనుగోలు వేగవంతం



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. రబీ 2024-25 పంట సీజన్‌ను కేంద్రంగా చేసుకుని జిల్లా అధికార యంత్రాంగం వరి సేకరణ పనులను వేగవంతం చేసింది. మే 24వ తేదీ నాటికి జిల్లాలో 1,81,843 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరిగిందని పౌర సరఫరాల శాఖ అధికారికంగా వెల్లడించింది. ఈ వరికి ప్రభుత్వం రూ.420 కోట్ల విలువ చెల్లించాల్సి ఉన్న నేపథ్యంలో ఇప్పటివరకు రైతులకు రూ.338 కోట్లకు పైగా నగదు చెల్లింపు జరిగింది.ఇప్పటిదాకా తీసుకున్న వరిలో సన్నలు రకం వరి సుమారు 94 వేల మెట్రిక్ టన్నులుగా ఉండగా, ఏ గ్రేడ్ వరి ఐదున్నర వేల టన్నులు, కామన్ రకం వరి సుమారు 82 వేల టన్నులు సేకరించారు. ఈ మొత్తం వరికి చెల్లించిన మొత్తం రూ.338.66 కోట్లు కాగా, అదనంగా బోనస్‌గా రూ.38.63 కోట్లను రైతులకు మంజూరు చేశారు. ఈ బోనస్ లబ్ధిని మొత్తం 10,122 మంది రైతులు పొందినట్టు అధికారులు తెలిపారు. వీరికి సుమారు 77,273 మెట్రిక్ టన్నుల వరిపై బోనస్ లభించింది. బోనస్ చెల్లింపులు నిర్ధారితమైన రకానికి మాత్రమే వర్తించాయి.ప్రస్తుతం జిల్లాలో 351 వరి కొనుగోలు కేంద్రాలు ఉండగా, వాటిలో 291 కేంద్రాలు మాత్రమే పూర్తిస్థాయిలో కార్యకలాపాల్లో ఉన్నాయి. మిగతా కేంద్రాలు కార్యకలాపాలు ప్రారంభించలేదు. అయితే జిల్లాలో కొనుగోలు కొనసాగుతున్న కేంద్రాల పనితీరును పర్యవేక్షించేందుకు అధికారులు నేరుగా పరిశీలనలు చేపడుతున్నారు. శనివారం తిరుమలాయపాలెం మండలంలోని జల్లేపల్లి, పాఠర్లపాడు పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల అధికారి, ఖమ్మం రూరల్ టెక్నికల్ సర్వీసు అధికారి కలిసి పరిశీలించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# సైనిక్ ఫలితాల్లో సత్తా చాటిన అజాద్ కోచింగ్ సెంటర్



**కూసుమంచి, మే 24, మహా:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు ప్రకటించిన, ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఫలితాలలో అజాద్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం సృష్టించింది. ఇటీవల వెలువడిన నవోదయ, ఏకలవ్య ఫలితాలు మరువక ముందే నేడు విడుదల అయిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఫలితాలలో మరోసారి విజయ కేతనాన్ని ఎగుర వేసింది.. ఏకంగా 28 ర్యాంకులు కైవసం చేసుకుంది. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లాంటి సైనిక్ త్రివిధ దళాలలో సేవలందించడానికి ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహించే సైనిక ప్రవేశ పరీక్షలో కూసుమంచి ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి తమ ప్రతిభ చాటుకున్నారు. సైనిక ప్రవేశ పరీక్ష 300 మార్కులకు గాను 247 మార్కులతో దాడి తరుణ్ కుమార్ రెడ్డి,216 మార్కులతో బజ్జూరి అక్షత్ రెడ్డి, 208 మార్కులతో ఐతగాని కుషాల్, 227 మార్కులతో రాయనబోయిన సహస్ర, 216 మార్కులతో బొడ్డు వినయ శ్రీ అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సైనిక్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆజాద్ సంస్థ కోచింగ్ సెంటర్ చైర్మన్ మహమ్మద్ జానీమియా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1993 లో స్థాపించి ఈ రోజు వరకు ఎందరో విద్యార్థులకు సీట్లు సాధించి పెట్టడం జరిగిందని. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో మాత్రమే ఇది సుసాధ్యం అయిందని అన్నారు. ఆజాద్ కోచింగ్ సెంటర్ నుండి 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 28 మంది క్వాలిఫై అయ్యారన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టణ ప్రాంత విద్యార్థులతో పోటీపడి జాతీయ స్థాయిలో టాపర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ కోచింగ్ సంస్థ డైరెక్టర్ ఆజాద్, కో డైరెక్టర్స్ సబీహ అంజుమ్,సయ్యద్ మియా, డీన్ అజాహరుద్దీన్ మహమ్మద్, ఉపాధ్యాయులు మాధవి, అరుణకుమారి, సమత, శిరీషా, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఫలితాలలో సత్తా చాటిన గ్రావిటి ప్రీమియర్ స్కూల్



**మహా, టేకులపల్లి:** మండల కేంద్రంలో గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ విద్యార్థులు, సైనిక్ స్కూల్ పోటీ పరీక్షలలో విజయం సాధించి సత్తా చాటిన మా విద్యార్థులు ఎం.అఖిల్ ఎల్, చేతన్ కుమార్. బి.జస్వంత్ రాం బి.అన్వేష్ బి, శరత్ పోటీ ప్రపంచంలో పరీక్ష ఏదైనా సరే, గ్రావిటి ప్రీమియర్ స్కూల్ విద్యార్థులు ముందుంటారని నిరూపిస్తూ.. సైనిక్ స్కూల్, ఏకలవ్య మోడల్ రెసిడెన్సీయల్ స్కూల్ లోనే కాకుండా నవోదయ మరియు ఒలింపియాడ్ వంటి పరీక్షల్లోను గోల్డ్ మెడల్స్ సాధించి అఖండ ప్రతిభను చాటుతున్నారు. ఈ సందర్భంగా గ్రావిటీ స్కూల్ చైర్మన్ బోడ పూన్య నాయక్ మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అద్భుతమైన వాతావరణంలో అన్నీ పోటీ పరీక్షలకు గాను విద్యార్థి ఏకాగ్రతతో కూడిన శిక్షణ ఇస్తూ పోటీ ప్రపంచంలో ఎటువంటి పోటీనైనా ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకొని చిన్న వయస్సు నుండే సమాజంలో విద్యా అవశ్యకాన్ని గుర్తించి పిల్లల భవిష్యత్తు సువర్ణ యుగం చేయడమే ఆశయమని అన్నారు.

# మీ ఇంటి ఆడపడుచులా నేను వస్తా

**తల్లాడలో 525 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ.. ఎమ్మెల్యే రాగమయి**




**తల్లాడ, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద తల్లాడ మండలంలో 525 మంది పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "మీ ఇంటి ఆడపడుచులా నేను వస్తాను. ఇల్లు పూర్తయ్యాక మీ గృహప్రవేశంలో పాలుపంచుకుంటా. పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదలకి ఈ రోజు ఆనందం తీసుకొచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశయాలతో పేదల ఇంటి కల నెరవేరుతోంది," అన్నారు.తల్లాడ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందగా, పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో ఇళ్ల నిర్మాణాలు కూడా మొదలయ్యాయని అధికారులు తెలిపారు. మొదటి విడతగా లబ్ధిదారుల ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ముందంజలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, పాక్స్ చైర్మన్ తూము వీరభద్రరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, యువ నాయకులు కిరణ్, రాయల రాము, గుర్రం శ్రీను, దిరిసాల నరసింహ రావు, జక్కంపూడి కిషోర్, గోవింద్ శ్రీను, దీవెల కృష్ణయ్య, గణేశుల రవి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, మండలంలోని అన్ని పంచాయతీల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కూడా హాజరయ్యారు.



# సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**నేలకొండపల్లి, మే 24 మహా:** తెలంగాణ ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. మండలం లోని చెరువుమాధారం, బుద్దారం, నేలకొండపల్లి, గువ్వలగూడెం గ్రామాలలో శనివారం పర్యటించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు.



# యువతకు ఉపాధి

**80 కు పైగా కంపెనీలలో 5 వేలకు పైగా ఉద్యోగాలు**

**100 కోట్లతో వైరా ప్రాంతానికి సాగునీరు అందించే రాజీవ్ కెనాల్ పూర్తి చేసాం**


**9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం**

**జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**




**వైరా, మహా:** యువతకు ఉపాధి కల్పనకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.5 వేలకు పైగా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 80 కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని , యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని మార్గాలు అన్వేషించి అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, చిన్న ఉద్యోగం ఐనా ముందు జాయిన్ కావాలని, ప్రతి నిమిషం విలువైనదని, ఉద్యోగం చేస్తూ కూడా యువత తమ అభివృద్ధి, లక్ష్యాల సాధన కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు.యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించ లేకపోయారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామని, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. పట్టణాలలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని అన్నారు. వైరా శాసనసభ నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 8 వేలకు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో చాలా మందికి నేడు ఉపాధి లభిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గ పరిసరాలలో ఉన్న నాగార్జున సాగర్ కాల్వ, వైరా చెరువు, ఇతర చెరువులకు సమృద్ధిగా నీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద ప్రత్యేకంగా రాజీవ్ కెనాల్ ను 100 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు.వైరా చెరువు కాల్వల పునరుద్ధరణ కోసం 44 కోట్లు మంజూరు చేశామని అన్నారు. చిన్న నీటి బొట్టు వదలకుండా రైతుల పొలాలకు సాగునీరు మళ్లించేలా చర్యలు చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు దాదాపు 21 వేల కోట్లతో 2 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని, రైతు భరోసా క్రింద 18 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టామని అన్నారు. పంట భీమా అమలు చర్యలు తీసుకుంటున్నామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అమలు చేస్తున్నామని అన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సాగునీరు సౌకర్యం కల్పించేందుకు 12 వేల 600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించామని, ఈ పథకం క్రింద 2 లక్షల 10 వేల ఎకరాల భూములలో బోర్లు, సోలార్ మోటార్, డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఈ సంవత్సరమే 5 లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 మంజూరు చేస్తామని, రాబోయే ఐదు సంవత్సరాల పాటు డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించనున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేస్తున్నదని తెలిపారు.నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేశామని అన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణ చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాబ్ మేళా కు దాదాపు 8 వేల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకుందని, దాదాపు 5 వేల మందికి 80 కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అన్నారు.యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళా లో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎం కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ఎంపికయిన యువతకు వివిధ కంపెనీల ఆఫర్ లెటర్ లను డిప్యూటీ సీఎం అందజేశారు.ఈ మెగా ఉద్యోగ మేళాలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ శాలోమ్ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మహా పత్రిక
ANN తెలుగు

# ప్రతి పల్లె అభివృద్ధే ఏకైక లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

- ★ సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన..
- ★ నిర్ణీత గడువులోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ★ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, మే 24, మహా:** ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఆ లక్ష్యంతోనే పనిచేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లల ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలాల్లోని పోచారం, జీళ్ళచెరువు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు రూ.280 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట అశ్వరావుపేట రోడ్డు నందు రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లకు ప్రాధాన్యత నిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి తన పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌస్సింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల ఇంచార్జ్ తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 90.706 కిలోల గంజాయి దహనం



**ఖమ్మం, మహా:** వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 90.706 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టెజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.ఖమ్మం వన్ టౌన్, త్రీ టౌన్ , ఖమ్మం రూరల్, ఖానాపురం హావేలి, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వైరా,తల్లాడ, సత్తుపల్లి, వేంసూరు, వివిఎం బంజర, ఏన్కూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 17 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 3కోట్ల గంజాయి పట్టివేత



**కొత్తగూడెం, మే 24 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు కోట్ల 90 లక్షల రూపాయల విలువగల ప్రభుత్వ నిషేధిత గంజాయిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, శనివారం ఉదయం 11:30 గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో గల ఎ సి ఎసులానగర్ మినిస్ట్రీ చర్చ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఎస్కార్ట్ గా వస్తున్న కారు నెంబర్ హెచ్ ఆర్ 05 బికె 6032 మరియు హెచ్ ఆర్ 63 ఇ 7315 అను నంబరు గల ఐషర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా 698 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. సుమారుగా 3 కోట్ల 49 లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనదని ఐషర్ వ్యానులో ఉన్న ముగ్గురు వ్యక్తులను కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## కేరళ తరహా ప్రజాపంపిణి వ్యవస్థ తీసుకరావాలి



**కారేపల్లి, మహా:** పేదలకు నిత్యావసర వస్తువులను అందించటానికి కేరళ రాష్ట్ర తరహా 12 రకాల నిత్యావసర వస్తువులు అందించే ప్రజాపంపిణి వ్యవస్ధను ను తీసుకరావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న ఉపాధీ పనులను వ్యకాస బృందం శనివారం పరిశీలించింది. ఈసందర్భంగా కూలీలను ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ దోపిడి నుండి రక్షించి పేదలకు నిత్యావసర వస్తువులు అందించటానికి కోసం ప్రారంభించిన చౌక దూకాణాలను పాలకులు బియ్యం పంపిణికే పరిమితం చేశారని విమర్శించారు. పేదల కోసం పెట్టిన పథకాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధుల కోతలు తప్ప పెంచిన దాఖలాలు లేవన్నారు. ఉపాధీ హామీ పథకానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గించారన్నారు. ఉపాధీ పనులను పేదలకు దూరం చేయటానికి పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించకుండా, కొలతలు, పోటో దింపు పద్దతి ని తీసుకవచ్చారన్నారు.

## శిక్షణలు విద్యార్థుల ఉన్నతికి వినియోగించాలి




**కారేపల్లి, మహా:** ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణాంశాలను తరగతిగదిలో అమలు జరిపి వారి ఉన్నతికి ఉపయోగపడేలా చేయాలని సింగరేణి మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజ్ అన్నారు. బాష, గణిత, కనీస సామర్థ్యాల సాధన పై మండల స్థాయి ఎస్‌జీటీ, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం, డీఎస్‌సీ`2008 ఉపాధ్యాయులకు కారేపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈసందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో జయరాజు మాట్లాడుతూ సులభతర బోధనా విధానాలు అమలు చేయటం ద్వారా విద్యార్థుల ఉన్నతి సాధించగల్గుతారన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు కనీస సామర్థ్యాలు, గుణాత్మక విద్యను అందించటానికి టీఎల్‌ఎం, గ్రంధాలయం ను వినియోగించుకోవాలన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లు నిర్వహించి పాఠశాల నిర్వాహణలో, విద్యార్థులు నమోదుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం పదోతరగతిలో మండల పస్ట్ వచ్చిన విద్యార్ధిని చాగంటి సాయి మన్వితను సన్మానించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు ఎండీ.బాబు, రిసోర్స్ పర్సన్లు బీ.శ్యామ్‌లాల్, ఎల్.లక్ష్మణ్, బీ.శ్రీను, బీ.రామకోటి, జాకీర్‌బాబా, కే.బాలాజీ, మోహన్, బీ.వీరన్న సీఆర్పీలు భూక్య విజయ్, లకావత్ రాము, ప్రమీల,వాంకుడోత్ మోతిలాల్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్‌ల పంపిణి చేసిన ఎంపీ రఘురాంరెడ్డి



**కారేపల్లి, మహా:** ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫార్సుతో మంజూరైన కారేపల్లి మండల లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్‌లను శనివారం అందజేశారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పేరుపల్లికి చెందిన రాయల సుజాత రూ. 52వేలు, కొత్తతండాకుచెందిన అజ్మీర పద్మ రూ.27వేలు, మాధారంకు చెందిన ఎస్‌కె. షహేదబేగం రూ.27వేలు, జైత్రాంతాండాకు చెందిన భూక్యా జ్యోతి రూ.19వేలు, మేకలతండా బాధితురాలకి రూ.19వేల చెక్‌లను ఎంపీ రఘురాంరెడ్డి చేతుల మీదిగా అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డతండా గిరిజన బిడ్డ ఐఐఎంకు ఎంపిక



**కూసుమంచి, మే 24, మహా:** కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామానికి చెందిన రైతు కుతూరు ఐఐఎం కు ఎంపికైంది.. రైతు సమన్వయ సమితి కూసుమంచి మండల మాజీ అధ్యక్షులు బానోతు రామ్ కుమార్ నాయక్ పద్మ కూతురు బానోతు జ్యోస్న(20) ఇటీవలే దేశస్థాయిలో నిర్వహించే ఐఐఎం పరీక్ష ఫలితాలలో ఉన్నత ర్యాంక్ సాధించి పంజాబ్ రాష్ట్రంలోనే అమృత్ సర్ సీటు సాధించడం జరిగింది. ఒక మారుమూల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టి సీటు సాధించినందుకు గ్రామ ప్రజలు, కాలేజీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని మరోసారి నిరూపించిన బానోతు జోష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## ఈఎంఆర్‌ఐ, గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి జిల్లా మేనేజర్ శివకుమార్

**నేలకొండపల్లి, మే 24 మహా:** నవజాతి శిశువుల మరణాల నివారణే లక్ష్యంతో నియోనేటల్ సేవలు అందిస్తున్నట్లు ఈఎంఆర్‌ఐ, గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సీహెచ్సీ ఆసుపత్రి వద్ద శనివారం నియోనేటల్ వైద్య సేవలు గురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు..ఖమ్మం జిల్లా లో 21, భద్రాధి కొత్తగూడెం జిల్లాలో 28, 108 అంబులెన్స్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వాహనం కనీసం నెలకు 120 వివిధ రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

# బయోచార్‌తో ముందుకు వెళ్లాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, మే 24 (మహా):** ప్రకృతి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అర్జించే పంటలను రైతులకు పరిచయం చేయడం, వృధాగా పోయే నీటిని ఒడిసిపట్టి ఇంకుడు గుంతల రూపంలో భూమికి తేమ అందించడం, తద్వారా భూగర్భ జలాలను సంరక్షించుకోవడం లాంటి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఎప్పుడూ ముందంజలో ఉంటారు. కొన్ని కొన్ని పనులలో తానే స్వయంగా పలుగు పార చేతపుచ్చుకొని కూలీలతో కలిసి పనిచేసి ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలను చైతన్య పరచడంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఒక అడుగు ముందే ఉంటారన్న సంగతి పాఠకులకు విధ్యుతమే. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాంతంలో పరిచయం లేని మరో ప్రక్రియ ద్వారా వ్యర్థాలను తమకనుగుణంగా మలుచుకుని, పొలాల్లో మంచి పంటలు పండించుకునేందుకు మరియు ఇతర అవసరాలకు వాడుకునే "బయోచార్" అదే సరికొత్త పథకాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. వివరాల్లోకి వెళితే..... తక్కువ ఆక్సిజన్ (గాలి) తో ఎండిపోయిన మొక్కలు, పనికిరాని చెట్ల కొమ్మలను కాల్చడం ద్వారా ఏర్పడే శాశ్వత కార్బన్ నిల్వతో కూడిన బొగ్గే బయోచార్" అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.ప్రకృతి వ్యవసాయం మరియు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా బయోచార్ తయారీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దిశగా ఆయన కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పక్కనే స్వయంగా మొట్టమొదటి ప్రయోగాత్మక ప్రదర్శనను నిర్వహించారు.ముందుగా ఒక ఖాళీ డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో గాలి ప్రవేశించేలా రంధ్రాలు చేశారు. ఆ డ్రమ్‌ను మూడు సిమెంట్ రింగుల మధ్య ఉంచి, అడుగులో ఎండిన ఆకులు వేసి మంట వెలిగించారు. పైభాగంలో ఎండిపోయిన, పనికిరాని మొక్కల భాగాలను వేసి, డ్రమ్‌కి మూత పెట్టారు. రింగుల మధ్యలోనూ ఆకులు, పొట్టులు వేసి మంట పెట్టడంతో లోపల ఏర్పడే పొగ తక్కువగా ఉంటుంది. తక్కువ ఆక్సిజన్‌లో కాలిన మొక్కలు బూడిదగా మారకముందే వాటిని నీటితో చల్లార్చితే, ఏర్పడిన బొగ్గును బయోచార్ అంటారని కలెక్టర్ స్వయంగా ప్రదర్శించారు. దీనిని పొడి లాగా చేసి పంటపొలాల్లో వాడితే మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు, దీనికి పశు మూత్రం జోడించి ఉపయోగిస్తే మరింత ఫలితం ఉంటుందని తెలిపారు.బయోచార్ అంటే ఏమిటి? కలెక్టర్ మాటల్లో...బయోచార్ అనేది పంట మిగులు, ఎండిపోయిన మొక్కలు, చెట్ల కొమ్మలు వంటి జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లో కాల్చి తయారుచేసే ప్రకృతి మిత్ర పదార్థం. ఇది శాశ్వతంగా కార్బన్ నిల్వ చేస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించే గుణాలు కలిగి ఉంటుంది.కలెక్టర్ బయోచార్ యొక్క ఉపయోగాలను ఈ విధంగా వివరించారుమట్టిలో జీవ పదార్థం పెంపు, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల, ఎరువుల అవసరం తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతికూలతలను తగ్గించే శాశ్వత కార్బన్ నిల్వ, నేల స్థిరంగా ఉండేలా చేయడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.పంట అనంతరం మిగిలిన మొక్కల చెత్త, గ్రామ శుభ్రపరిచే పనుల్లో వెలువడే చెట్ల భాగాలు వంటి వనరులు విరివిగా లభిస్తున్నాయి. వీటిని వినియోగించి గ్రామస్థాయిలో చిన్న బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేస్తే, రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉత్తమ మార్గంగా నిలుస్తుందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

## రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



**కూసుమంచి, మే 24, మహా:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కూసుమంచి మండలంలోని చిన్న పోచారం, జీళ్ళచెరువు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపికైన ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని స్పష్టం చేశారు. మొదటి విడతగా వేలాదిండ్లను మంజూరు చేసి వారికి మొదటి విడత నిధులను కూడా నేరుగా లబ్దిదారులు ఖాతాలోనే జమ చేయడం జరిగిందన్నారు నియోజవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని రెండో విడతగా మరో 3500 ఇచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు మొదటిగా బీదలు కడుపేదలు కూడు లేని వారు ఇంద్ర మిల్లు నిర్మాణం చేసుకోవాలని ఆ తర్వాత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిర మిల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఇల్లు రాలేదని ఏ ఒక్కరు కూడా బాధపడాల్సిన అవసరం లేదని కచ్చితంగా తెలంగాణ ప్రభుత్వం అర్హులకు ఇందిరమెళ్ళు మంజూరు చేసి తీరుతుందని హామీ ఇచ్చారు.గత 15 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కనీసం మండలానికి 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేడు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఇందిరమ్మ ఇండ్ల పై ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇందులో ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు త్వరగా ఇంటి నిర్మాణం ప్రారంభించాలని కోరారు. అధికారులు లబ్ధిదారులను సమన్వయం చేసుకొని ఇంటి నిర్మాణం త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, ఇన్చార్జ్ తహసిల్దార్ కరుణశ్రీ, వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి సరిత, ఏవో రామడుగు వాణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు.

# గోశాలకు పశుగ్రాసం వితరణ



**నేలకొండపల్లి, మే 24 మహా:** ప్రముఖ వ్యాపారి మాటూరి సుబ్రహ్మణ్యం శ్రీదేవి దంపతుల కుమార్తె ఉదయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం గోశాలకు పశుగ్రాసం ను వితరణ గా అందించారు. శనివారం తన పుట్టిన రోజు కు ఖర్చు చేయకుండా.. పశువుల కోసం ట్రాక్టర్ వరి గడ్డి ని కొనుగోలు చేసి... గోశాల కు అందించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు మాట్లాడారు...పుట్టిన రోజు సందర్భంగా ఆడంబరాలకు ఖర్చు చేయకుండా.. గోశాలకు పశుగ్రాసం ను కొనుగోలు చేసి అందించటం సంతోషంగా ఉందని అన్నారు. చిన్నారి స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ శభాష్ అంటూ అభినందించారు. ఈకార్యక్రమంలో రేగూరి హనుమంతరావు, యర్రా నాగేశ్వరరావు, తెల్లాకుల ఆశోక్, దోసపాటి *చంద్రశేఖర్. తెల్లాకుల జయశ్రీ, కొత్తా కరుణ, బొనగిరి రామశేషయ్య క్రాంతికిరణ్, దోసపాటి అచ్యుతీమయ్య, ఎండూరి బ్రహ్మం పాల్గొన్నారు.

# అధికారులను నిలదీసిన గ్రామస్థులు



**అశ్వారావుపేట, మే 24, మహా:** భూసేకరణ కోసం రామన్నగూడెం గ్రామానికి వచ్చిన అధికారులను స్థానికులు నిలదీయడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. శనివారం సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి భూములు సేకరించేందుకు వచ్చిన భూసేకరణ అధికారులు, పోలీసు అధికారులను గ్రామస్థులు అడ్డుకున్నారు. 17 సంవత్సరాల క్రితం వెంకమ్మ చెరువు వరద కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇంకా మంజూరు కాలేదని, అదే విధంగా ఆదివాసీలకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటివరకు మంజూరు చేయలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా జిల్లా కలెక్టరు వచ్చి సమస్యలు పరిష్కరించాలి. తర్వాతే భూసేకరణకు రావాలి, అని వారు స్పష్టం చేశారు. అనంతరం ఉప తహసీల్దారు, పోలీసు అధికారులు చర్చలు జరిపి, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు తమ నిరసన విరమించారు.

# కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఎదుట ధర్నా



**కూసుమంచి, మే 24, మహా:** కూసుమంచి మండలం, గట్టు సింగారం గ్రామానికి చెందిన దళిత రైతులు లంజపల్లి ఈదయ్య, కలకొండ వీరస్వామి భూమి విషయంలో నష్టం చేస్తున్నారని ఆరోపిస్తూ బాధితులు, కుటుంబ సభ్యులు శనివారం కూసుమంచి రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. గత 50 ఏళ్లగా సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఆ భూమిపై ఒక ప్రైవేట్ వ్యక్తికి దారిగా అవసరం అంటూ, ఎమ్మార్వో కరుణ శ్రీ పది నెలలుగా ఈ రైతులను బెదిరిస్తూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ధర్నా చేశారు.అనంతరం ఎమ్మార్వో కరుణ శ్రీ దిగివచ్చి భవిష్యత్తులో అట్టి దళిత భూములకు నష్టం కలిగించకుండా, గ్రామస్థుల సమక్షంలో రైతులతో చర్చించి పరిష్కారం కోసం ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోపె వినయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు భారీ మల్సూర్ యాదవ్, గ్రామ పెద్దలు పెరుగు సైదుబాబు యాదవ్, బొజ్జ ఉపేందర్ మాదిగ, మేడేపల్లి ఉపేందర్, చాట్ల రత్నమ్మ,పిట్ట రాజు,కాలకొండ నీలమ్మ,రమాదేవి,చట్ల పెద్ద భద్రయ్య, కలకొండ లక్ష్మీనారాయణ మోదుగు లక్ష్మి పిట్ట రమాదేవి కలకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమ ధ్రువతార గిరిప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం మే 24 (మహా):** కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనతగిరిప్రసాదుకు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అధ్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు.

# జాతీయ రహదారులతోనే జిల్లా సమగ్ర అభివృద్ధి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**కూసుమంచి, మే 24, మహా:** జాతీయ రహదారుల నిర్మాణంతోనే ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కూసుమంచిలో శనివారం ప్రముఖ వ్యాపారి ఆర్యవైశ్య నాయకులు భువనగిరి ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేంద్రప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం సూర్యాపేట జాతీయ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు . అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ఫీల్డ్ హైవే రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఈ హైవే ఏర్పాటుతో ఉత్తర దక్షిణాది ప్రాంతాలు అనుసంధానం అవుతాయని తెలిపారు. హైవేల నిర్మాణం కారణంగా జిల్లా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు అదేవిధంగా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణం ఆలస్యం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. రవాణా సదుపాయం, సమాచార వ్యవస్థ ఉంటే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులన్నీ పూర్తయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి వెంట నాయకులు ఎండీ హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, రామా శ్రీను, సెట్రామ్ నాయక్, చందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఆంజనేయులును పరామర్శించిన సండ్ర, స్వర్ణఅదేవిధంగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు మద్దినేని స్వర్ణ కుమారి.. బోనగిరి ఆంజనేయులును వేరువేరుగా పరామర్శించారు.

# రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి




**కూసుమంచి, మే 24, మహా:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు నియంత్రణ చట్టం తేవాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా లు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు విద్యారంగాన్ని వ్యాపారమయంగా మార్చడంతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అడ్డు అదుపు లేకుండా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు,నరేందర్,ఎర్ర అఖిల్ కుమార్, కర్క గణేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు వి.వెంకటేష్, సురేష్,రాష్ట్ర కమిటీ సభ్యులు అజయ్, అంగిడి కుమార్, నరేష్, చైతన్య, మధు, సీతారాం, నరేందర్, లక్ష్మణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం.. భర్తకు దేహ శుద్ధి



**అశ్వారావుపేట, మే 24, మహా:** వివాహేతర సంబంధం పెట్టుకున్న భర్తను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య అతనికి దేహ శుద్ధి చేసింది. అతనితో ఉన్న మహిళను మంచానికి కట్టేసి నిరసన వ్యక్తం చేసింది. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... వినాయకపురానికి చెందిన అబ్దుల్ హకీజ్ తన ఇంట్లో ఓ మహిళతో ఏకాంతంగా ఉన్నాడు. అదే సమయంలో అతని భార్య ఫాతిమా కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి వెళ్లి వారిని అడ్డంగా పట్టుకుంది. కోపానికి గురైన ఆమె, తాడుతో భర్తను మరియు అతనితో ఉన్న మహిళను ముందుగా మంచానికి, ఆ తరువాత కిటికీకి కట్టేసి స్థానికుల ముందు నిలదీసింది.

# పంజాబ్ నేషనల్ బ్యాంకును ప్రారంభించిన సింగరేణి సంస్థ చైర్మన్ బలరాం



**భద్రాద్రి కొత్తగూడెం, మే 24 మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్త గూడెంలో పంజాబ్ నేష న ల్ బ్యాంక్ వారి మొద టి బ్రాంచ్ ను సింగ రేణి సీఎండీ ఎన్ .బ ల రాం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు . ఈ సంద ర్భంగా సీఎండీ ఎన్ .బ ల రాం మాట్లాడుతూ ఈ బ్యాంకు ద్వారా కొత్తగూడెంలోని పలు పరిశ్రమలకు మరియు ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందించడం మరియు అంతేకాకుండా పంజాబ్ నేష న ల్ బ్యాంక్ ద్వారా సింగ రేణి సంస్థలోని కార్మికులకు ఒక కోటి 25 లక్షలు ప్రమాద భీమా మరియు కాంట్రాక్టు కార్మికుల కు రూ ల క్ష ల ప్ర మాద బీమా స దుపాయాన్ని క ల్పిస్తున్న విష యాన్ని గుర్తుచేశారు కార్మికుల కు ఈ బ్యాంక్ ద్వారా ఉత్త మ సేవ లు అందించాల ని బ్యాంకు ఉన్నతాధికారులను సిబ్బందిని కోరారు.ఈ కార్య క్ర మంలో పంజాబ్ నేష నల్ బ్యాంక్ డిప్యూటీ జీఎం సికింద్రాబాద్ స ర్కిల్ హెడ్ సుజిత్ కుమార్ ఝా జీఎం(ప ర్స న ల్ ) వెల్ఫేర్ , సీఎస్ఆర్ జి.వి.కిర ణ్ కుమార్ జి ఎం (సెక్యూరిటీ లక్ష్మీనారాయణ , ఏ జి ఎం (పర్సనల్ రాజేంద్రప్రసాద్ గారు డి జి ఎం (పర్సనల్ ముకుంద సత్యనారాయణ గారు డి వై పి.ఎం బి సుశీల్ కుమార్ పాల్గొన్నారు.


# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**ఖమ్మం, మహా:** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్, హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.00 గంటల వరకు జవాబు పత్రాలను, ఉదయం 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు.

# రైతులకు పచ్చి రొట్ట సబ్సిడీ విత్తనాలు పంపిణీ

**టేకులపల్లి మహా:** టేకులపల్లి మండలం బేతంపూడి సహకార ప్రాథమిక వ్యవసాయ ద్వారా రైతులకు పచ్చిరొట్ట సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి సొసైటీ సహకార సంఘం చైర్మన్ లక్కినేని సురేందర్రావు సొసైటీ సీఈఓ ప్రేమ చారి తాసిల్దార్ ముత్తయ్య కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు దేవా నాయక్, గణేష్, రెడ్యానాయక్, పోశాలు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు



Follow: @ANNTELUGU
25-5-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మంత్రుల అండతోనే తిరంగ్ యాత్రపై దాడి



**ఖమ్మం, మహా:** దేశ రక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెడుతూ ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన ఆర్మీ జవన్లాకు మద్దతుగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతుంటే ఎక్కడా లేని విధంగా ఖమ్మంలో జాతీయవాదాన్ని నిర్మూలించే దిశగా, జాతీయవాదులపై దాడి చేయడం శోచనీయమని, ఇది కేవలం మంత్రుల అండతో జరిగిన దుశ్చర్య అని భారతీయ జనతా పార్టీ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పుట్టిందే ముస్లింల కోసం అంటూ జిల్లాకు చెందిన మంత్రి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మహేష్‌గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ఆ మాట వాస్తవమేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన తిరంగ యాత్ర సందర్భంగా ఓ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జాతీయవాదులపై చేసిన దాడి విషయాన్ని పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ కమిటీ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా దాడిలో గాయపడిన బిజెపి ఖమ్మం జిల్లా లీగల్ అద్వయిజర్ వెంకట్ గుప్తాను వారు పరామర్శించారు. అనంతరం నగరంలోని హోటల్ మనార్వ్ గ్రాండ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ అంజరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాషా, లీగల్‌సెల్ అద్వయిజర్ రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు మాట్లాడారు. ఖమ్మం గడ్డపై త్రివర్ణ పతాకం ఎగరడం ఇదే తొలిసారి కాదని, దేశం కోసం వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ జవాన్లకు మద్దతుగా జరిగిన తిరంగ యాత్రపై దాడి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్నాయని, క్లిష్టమైన ప్రాంతాల్లోనూ ర్యాలీలను అడ్డుకున్న సంఘటన జరగలేదని, కానీ ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన దాడి దేశ భద్రతకు పెను ప్రమాదమన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక మంత్రి గతంలో ముస్లింల కోసమే తమ పార్టీ పుట్టిందంటూ చేసిన వ్యాఖ్యలే జాతీయవాదులపై జరిగిన దాడికి ఆజ్యం పోసిందని విమర్శించారు. ప్రధాన శాఖలకు ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాలో జాతీయవాదంపై జరిగిన దాడిని ఎందుకు

ఖండిరచలేకపోయారని ప్రశ్నించారు. మతవిద్వేశాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేసే మీలాంటి వారి అండ చూసుకొనే జాతీయవాదాన్ని వ్యతిరేకించడంతో పాటు, జాతీయవాదులపై దాడులకు దిగే దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తిరంగ యాత్రపై దాడి జరిగితే కనీసం ఖండిరచడానికి కూడా మీకు మనసు రాలేదా? అని స్థానిక మంత్రులను ఉద్దేశించి ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ వల్ల ఫలితం ఏంటి? అని కొందరు చేస్తున్న వ్యాఖ్యలపై మాట్లాడుతూ "పాకిస్తాన్ ప్రధాని మావల్ల కాదు.. తప్పైందిరో మొర్రో" అని ఒప్పుకుంటున్నప్పటికీ.. అలాంటి వ్యాఖ్యలు చేసే వారికి సోయిలేకుండా

పోతుందని ఎద్దేవా చేశారు. అమెరికా, చైనాలాంటి పెద్ద దేశాలు సైతం యుద్ధానికి దిగాల్సిన పరిస్థితి వస్తే భారత్ వద్ద ఉన్న ఆయుధాలను చూసి నోరెళ్లబెడుతున్నాయని స్పష్టం చేశారు. తిరంగ యాత్ర భారతీయ జనతా పార్టీ ర్యాలీ కాదని, దేశ భద్రత కోసం అహర్నిషలూ పోరాడుతున్న జవాన్లకు మద్దతుగా జాతీయవాదులు, మేదావులు కలిసి చేస్తున్న మహోన్నతమైన కార్యక్రమమని వివరించారు. అలాంటి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసు శాఖ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే నెపంతో బిజెపి శ్రేణులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 25న జిల్లాలో మహిళల నేతృత్వంలో సిందూర్ యాత్ర జరగబోతుందని, ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా అధికారులతో పాటు, సిందూరాన్ని కోల్పోయిన మహిళలకు మద్దతుగా ఈ కార్యక్రమం జరగబోతుందని, ఆ కార్యక్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు

చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా, దేశంలో శాంతి నెలకొనేలా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశానుసారం దాడి ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేశామని, పూర్తిస్థాయి నివేదికను అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే 25న జరగబోయే సిందూర యాత్రకు మహిళామణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలను మూసివేయడం హేయమైనచర్య



**ఇల్లెందు, మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ శాఖపరిధిలో గల 12 ఇంటర్మీడియట్ గురుకులాలను విద్యార్థులు లేరనే నెపంతో సర్కారు మూసివేయాలనిచూస్తోందని ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనుకకు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద. నాగక్రిష్ణ , బయ్య అభిమన్యు డిమాండ్ చేశారు.శనివారం జరిగిన సమావేశం లో మాట్లాడుతూ ముఖ్యంగా ఈ గురుకులాలలో పేద , బలహీన వర్గాల నుండి వచ్చిన విద్యార్థులు చదువుతున్నారని వీటిని మూసి వెయ్యడం ద్వారా వారు విద్యకు దూరం అవుతారని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను మూసి వేసి ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యసంస్థలకు కట్టబెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని వారు మండి పడ్డారు. ఈ మూసివేసే విద్యాసంస్థలలో భద్రాచలం గురుకులం కూడా ఉందని ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ఇందులో చదువుతున్నారని దీనిని మూసివేయడం ద్వారా వారి తమ విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉంది అని వారు అన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను అభివృధి చేయాల్సిన ప్రభుత్వమే వాటిని మూసివేయడం సిగ్గుచేటు అని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనుకకు తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ సునీల్ కుమార్ అన్వేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత వేసవి క్రీడ శిక్షణా శిబిరం



**ఇల్లెందు, మహా.:** ఇల్లందు 24 ఏరియా రన్స్ అండ్ గోల్స్ స్టేడియం నందు సింగరేణి కార్మికుల పిల్లలకు వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు శారీరకంగా, మానసికంగా ఎంతో దోహద పడతాయని, పిల్లలు చిన్నతనం నుంచే క్రీడా స్ఫూర్తినిపెంపొందించుకోవాలన్నారు.వేసవి సెలవుల్లో సెల్ ఫోన్లు వాట్సఅప్ లతో కాలయాపన చేయకుండా క్రీడల పై దృష్టి పెట్టాలని, ఆటలపై ఆసక్తి పెంచుకొని ఎంతో మంది తమలోని ప్రతిభను కనపరచి ఉన్నత శిఖరాలను అందుకున్న వారిని స్ఫూర్తిగ తీసుకోని ఎదగాలని, క్రీడలలో గెలుపు ఓటమిని సమాంతరంగా భావించడం అలవాటు చేసుకున్నవారు నిజజీవితంలో వచ్చే కష్టాలు సుఖాల ద్వారా వచ్చే భయాన్ని జయించుట అలవాటు అవుతుందని అన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికుడు



**కూసుమంచి, మే 24, మహా:** కల్లు గీత కార్మికుడు మంద వెంకన్న గౌడ్ (60) కల్లు కోసం తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం కూసుమంచి తాటి వనంలో జరిగింది. మండల కేంద్రమైన కూసుమంచికి చెందిన కల్లు గీత కార్మికుడు మంద వెంకన్న గౌడ్ గత నాలుగు దశాబ్దాలుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాడు. ఎప్పటి మాదిరిగానే కూసుమంచి పొలాల్లోని తాటి వనానికి వెళ్లి మోకు ముస్తాదుతో తాటి చెట్టు ఎక్కి గెల గీసి కల్లు తీసుకొని క్రిందకు దిగుతున్నాడు. మధ్యలో ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడ్డాడు. నడుముకు, తలకు, చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తాటి చెట్టుపై నుండి వెంకన్న కింద పడటాని గమనించి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. వెంటనే 108కు ఫోన్ చేసి అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెంకన్నను తరలించారు.



# క్రమ-శిక్షణ, నిబద్ధతకు మారుపేరు గిరిప్రసాద్

**ఖమ్మం, మహా:** క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరుగా దివంగత సిపిఐ నేత, సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ నిలిచారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ తెలిపారు. తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం పరితపించిన మహోన్నతుడని ఆయన కొనియాడారు. గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రిక్కాబజార్ హైస్కూల్ గ్రౌండ్స్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ గిరిప్రసాద్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో సంక్లిష్ట పరిస్థితి నెలకొందని మావోయిస్టుల పేరుతో అమాయక గిరిజనుల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు.అమిత్ షా ప్రకటించినట్లుగా మావోయిస్టు నిర్మూలన 2026 మార్చి 31 కాదు కదా ఎన్నటికి అది సాధ్యం కాదని నారాయణ తేల్చి చెప్పారు. సిద్ధాంతాన్ని ఆచరిస్తున్న కొంత మందిని హత్య చేయడం సాధ్యమేమో కాని సిద్ధాంతాన్ని చంపేయడం అంత తేలిక కాదని అదే సమయంలో మావోయిస్టులు సైతం తమ పంథాను మార్చుకోవాలన్నారు. నాడు సాయుధ పోరాటంలో వేల మందిని హతమార్చారని గిరిప్రసాద్ ని సైతం హతమార్చాలని ప్రయత్నించినప్పుడు తుపాకి గుండుకు ఎదురొడ్డి నిలిచారని నారాయణ తెలిపారు. ఈ దేశంలో టెర్రరిస్టుల పట్ల మోడీ మెతక వైఖరిని అవలంభిస్తూ మావోయిస్టుల విషయంలో మాత్రం సరిహద్దు సైన్యాలను దింపి అంతమొందించాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మేము శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా ఎందుకు చర్చలు జరపడం లేదన్నారు. ప్రశ్నించే వారిని చంపేస్తూ నియంత పాలనవైపు మోడీ అడుగులేస్తున్నారని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. ఈ దేశంలో కులగణన 2029 నాటికి పూర్తి చేయాలని ఈ దేశ చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని నారాయణ డిమాండ్ చేశారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులు కారా : కూనంనేని మావోయిస్టులు ఈ దేశ పౌరులు కారా శాంతి చర్చలకు సిద్ధమంటే ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రశ్నించే వారిని బిజెపి ప్రభుత్వం హతమారుస్తుందని ఆయన ఆరోపించారు. గిరిప్రసాద్ 29వ వర్ధంతి సభలో కూనంనేని మాట్లాడుతూ నాడు నైజం రక్కసి మూకలు ఐదువేల మందిని హతమార్చారని నాడు నిజాం ప్రభుత్వం ఏవిధంగా పట్టుకొచ్చికాల్చి చంపిందో ఇప్పుడు బిజెపి ప్రభుత్వం అదే పంథాను అనుసరిస్తుందన్నారు. నేరస్తులు, ఆర్థిక అరాచవాదులు సమాజంలో పెద్ద మనుషులుగా చెలమణి అవుతుంటే ప్రశ్నించే వారు ఏదో ఒక రూపంలో చంపబడటమో, జైళ్లలో ఉండటమో జరుగుతుందని ఆయన తెలిపారు. అమితే దాహం ఎంత మందిని చంపితే తీరుతుందని కూనంనేని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదంటున్నారని పని చేయాలనుకున్న ఆలోచనను, సిద్ధాంతాన్ని చంపేయడం ఎవరి తరం కాదన్నారు. తెలంగాణ చైతన్యానికి ప్రతీక అని ఈ గడ్డ పైన మతోన్మాదానికి, కుల మత రాజకీయాలకు స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. డిసెంబరు 26న భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని ఐదు లక్షల మందితో ఖమ్మంలో కమ్యూనిస్టుల సత్తా ఏమిటో చూపాలని ఆయన కోరారు. మారిన రాజకీయ పరిస్థితుల్లో పోరాటాల్లో కాస్త వెనుకబడినా మరోసారి జూలు విదిల్చి ప్రజల పక్షాన పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాలే అమరులకు సరైన నివాళి అని ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా తదితరులు ప్రసంగించారు. సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుజమ్ములజితేందర్రెడ్డి, మిరియాల రంగయ్య,యర్రాబాబు, గిరిప్రసాద్ తనయుడు నల్లమల చక్రవర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి, మిడికంటి వెంకట రెడ్డి, రావి శివరామకృష్ణ, అజ్మీర రామ్మూర్తి, జాగర్లమూడి రంజిత కుమార్, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# అభివృద్ధికి ఆమడ దూరంలో వైరా మున్సిపాలిటీ



**వైరా, మహా:** వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. సిపిఐ (ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం శనివారం వైరాలో జరిగిన జాబ్ మేళాలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వైరా నియోజకవర్గ కేంద్రంలోని మౌలికమైన సమస్యలు పరిష్కారానికి నిధులు కేటాయించాలని, ఏన్కూర్ మండలంలో సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ కింద భూములు కోల్పోయిన రైతులకు పెండింగులో ఉన్న నష్టపరిహారం డబ్బులు విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 2018 ఆగస్టు 2న సోమవారం మేజర్ గ్రామ పంచాయతీలో ఐదు గ్రామాలను విలీనం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైరా మున్సిపాలిటీని ఏర్పాటు చేసి నేటికీ ఆరు సంవత్సరాల తొమ్మిది నెలల 22 రోజులు కావస్తుందని, నాటి నుండి నేటి వరకు వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఉపాధి పనులు లేక గ్రామీణ ప్రజలు ఉపాధిని కోల్పోయారని, ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు లేక వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు రైతులు బాణోత్ రవి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన తాసిల్దార్



**మణుగూరు, మహా:** పినపాక నియోజకవర్గానికి చెందిన అశ్వాపురం మండలానికి నూతన తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన కే. రాజారావు గారు, మణుగూరులోని ప్రజా భవన్లో పినపాక శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.అవకాశాన్ని వినియోగించుకుని ప్రజలకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సేవలందించాలని, ప్రభుత్వ పథకాల అమలులో మేధస్సుతో ముందుండాలని రాజారావు ని అభినందించిన ఎమ్మెల్యే... తహసీల్దార్ గా ఆయన బాధ్యతలు జిల్లాలో మంచి పరిపాలనకు నాంది కావాలని ఆకాంక్షించారు.

# అందాల పోటీపై ఇప్పుడెమంటారు...?

**ఖమ్మం, మహా:** అందాల పోటీల సందర్భంగా మహిళలను కించపరిచారని పోటీల్లో పాల్గొన్న వారు ఆరోపిస్తుంటే ప్రభుత్వం ఇప్పుడు ఏమి సమాధానంచెబుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ప్రశ్నించారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ 2025 పోటీలపై కమ్యూనిస్టు పార్టీగా స్పందిస్తూ అందాల పోటీలు మహిళలను కించపరిచేవిగా ఉన్నాయని అన్నందుకు కొందరు అవాక్కులు చేవాక్కులు పేలారని ఇప్పుడు మిస్ ఇంగ్లాండ్, మిల్లా సన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ పోటీల్లో పాల్గొనే వారిని వేశ్యల్లా చూస్తున్నారని ఆమె తెలిపిందని నారాయణ అన్నారు. అందాల పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీల్లో ఒక టేబులు ఇద్దరు అందగత్తెలను కేటాయించారని ఆ టేబుల్ వద్ద కూర్చున్న అతిథులను అలరించాలని ఇటువంటిది ఎక్కడ లేదన్నారు.